మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శుక్రవారం - 25 - అక్టోబర్ - 2024 : పేజీలు 8

## ప్రభుత్వ సొమ్మును పక్క దారి పట్టించిన ప్రిన్సిపాల్

- ✦ సుమారు నాలుగు మాసాలుగా కాన రాని అయ్యావార్లు
- ✦ కళాశాలకు హాజరైనట్టు పొందు పరచడమా
- ✦ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు
- ✦ జిల్లా స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి సమగ్ర విచారణ జరపాలి
- ✦ కోరుతున్న ప్రజానీకం

**బొమ్మనహాల్ అక్టోబర్ 24 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ వెల్సన్ ఫెరర్ జూనియర్ కళాశాల నందు ఇద్దరు జూనియర్ లెక్చరర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. గత నాలుగు మాసాల నుండి కళాశాలకు రాకుండ, అనంతపురంలో డి.ఎస్.సికి ప్రిపేర్ అవుతూ కళాశాలలో విధులు నిర్వహిస్తున్నట్లు అటెండెన్స్ బుక్కులో సంతకాలు చేసి వేతనాలు పొందుతున్నా సంఘటన బొమ్మనహాల్ కళాశాలలో వెలుగు లోకి వచ్చింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బొమ్మన హాల్ లోని కళాశాలలో జువాలజీ సబ్జెక్టుకు సంబంధించిన లెక్చరర్ పుష్పరాజు, బాటనికి సంబంధించిన లెక్చరర్ గంగిరెడ్డి, వీరిద్దరూ గత నాలుగు మాసాలుగా కళాశాలకు రావడంలేదని

మిగతా 2లో

## త్వరలో అనంత నగరాభివృద్ధి..



రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం అక్టోబర్ 24 మనంన్యూస్ ప్రతినిధి :** త్వరలో అనంతపురం నగరాన్ని అభివృద్ధి చేస్తామని, రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు సీ.ఎం. ఆర్.ఎఫ్.క్రిందమంజూరైనమొత్తాలనుచెక్కుల రూపంలో అందజేశారు. నియోజకవర్గంలోమరో7మందికిసీఎంఆర్ఎఫ్ కిందమంజూరైన11 లక్షల 70వేల 989రూపాయలచెక్కులను లబ్ధిదారులకు అందజేసారు.ఇందుకు లబ్ధి దారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజారోగ్యం విషయంలో సీఎం చంద్ర బాబు ఉదారంగా ఉన్నారన్నారు.సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ కూడా అన్ని విషయాల్లో సానుకూ లంగా స్పందిస్తు న్నారని అన్నారు. నాలుగు నెలల్లో అర్బన్ నియోజకవర్గంలో 35 లక్షల రూపాయలు సీఎంఆర్ ఎఫ్ కింద సాయం అందించామన్నారు. అనంతపురం నియోజకవర్గ అభివృద్ధి విషయాన్ని రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదృష్టికి తీసుకెళ్లామన్నారు. త్వరలోనే నగరాభివృద్ధి ఎలాఉంటుందో అందరూచూస్తారని ఎమ్మెల్యేదగ్గుపాటి పేర్కొన్నారు.

## రాప్తాడు నియోజకవర్గ వరద బాధితులను ఆదుకోండి

- ✦ కనగానపల్లి చెరువు మరమ్మతులకు రూ.50 లక్షలు నిధులు ఇవ్వండి
- ✦ జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్‌కు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి
- ✦ కనగానపల్లి చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఇతర అధికారులు



**అనంతపురం అక్టోబర్ 24 మనంన్యూస్ :** గ్రామస్తులతో పాటు పంటలు కోల్పో యిన రైతులతో కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడారు. కనగానపల్లి చెరువు మరమ్మతులకు మొత్తం 50 లక్షల రూపాయల వరకు అవుతుందని ఈ నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కు ఎమ్మెల్యే సునీత వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆమెమాట్లాడుతూనియోజకవర్గంలో భారీ వర్షాలు వరదల కారణంగా వేలాది ఎకరాల్లో పంటలు కోల్పోయారన్నారు. వీట న్నింటికీ పరిహారం వచ్చే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లువివరించారు.కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించారని.. ఇప్పటికే ఇరిగేషన్ మంత్రి దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లామని వివరించారు. మరోవైపు జిల్లాకలెక్టర్టీఎస్ చేతన్ మాట్లాడుతూ రెడ్డివారి కుంట కెపాసిటీ మొత్తం 21 వేల క్యూసెక్కులు అని అయితే ఒక్కసారిగా 30వేల క్యూసెక్కుల నీరు రావడంతో తెగిపోయినట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా కేవలం ఐదు గంటల్లోనే 1900 మిల్లీమీటర్ల వర్షం కురవడం వల్లచాలానష్టంజరిగిందన్నారు.ముఖ్యంగా కనగానపల్లిమండలంలో188మిల్లీమీటర్ల వర్షం కురిసిందని..అందుకేచెరువుతెగినట్లు వివరించారు. ఇరిగేషన్‌శాఖఅధికారులకుతగినఆదేశా లిచ్చా మని.. శాశ్వత ప్రాతిపదికన చెరువుకు పరమతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



అనుకోకుండా వచ్చిన వరదలతో రాప్తాడు నియోజకవర్గంలో పంటలకు అపార నష్టం వాటిల్లిందని, అలాగే చాలామందికి ఇళ్లు కోల్పోయారని.. వారందరినీ ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. కనగానపల్లి మండల కేంద్రంలో తెగిపోయిన (బ్రీచ్) సాగునీటి చెరువును, చెరువు క్రింద దెబ్బ తిన్న వరి పంటను, పంట పొలాలను, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ పరిశీలించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం ఆర్.డి.ఓ. మహేష్, జలవనరుల శాఖ ఎస్.ఈ.విశ్వనాథ్ , ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ తదితర అధికారులతో పంటలను, తెగిపోయిన చెరువును పరిశీలించారు.

## సకాలంలో స్పందించి భారీ నష్టాన్ని అరికట్టాం

- ✦ ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాం
- ✦ ఇళ్ల నష్టానికి సంబంధించి ఈనెల 26న నష్టపరిహారం అందిస్తాం.. నేరుగా బాధితుల ఖాతాల్లోకి జమ చేస్తాం..
- ✦ వాగులు, వంక పోరంబోకు భూముల ఆక్రమణలపై రెవెన్యూ, మున్సిపల్, సివిల్ సప్లైస్, సర్వే శాఖలతో జాయింట్ సర్వే చేపడతాం
- ✦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

జిల్లాలో అనుకోకుండా వచ్చిన వరదలతో ప్రాణ నష్టాన్ని నివారించామని, సకాలంలో స్పందించి భారీ నష్టం జరగకుండా అరికట్టామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్పష్టం చేశారు.అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సాయంత్రం ఆకస్మిక వరదలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం పైనున్న పరివాహక ప్రాంతాల్లో, కొద్ది రోజులుగా కర్ణాటకలో భారీ వర్షాలు రావడం, శ్రీ సత్యసాయి జిల్లాలో కూడా ఈనెల 16, 17వ తేదీలలో భారీ వర్షం కురవడంతో పైన ఉన్న ప్రాంతాలు పూర్తిగా సంతృప్త స్థాయిలో నిండడం జరిగిందన్నారు.అయితే ఊహించని విదంగా మూడు గంటల్లో అంచనా వేయలేని వర్షపాతం కురవడం వల్ల, పైన ఉన్న పావగడ, కనగానపల్లి, రాప్తాడు నుంచి పండమేరు వంక ద్వారా అనంతసాగరం, బుక్కరాయసముద్రం చెరువులకు వరద నీరు చేరుకుందన్నారు. కనగానపల్లిలో 15 సెంటీమీటర్ల వర్షం కురవడంతో ఆ నీరు కిందికి వచ్చిందన్నారు. జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ తెల్లవారుజామున 3 నుంచి 3:30 గంటల మధ్య నగర శివారు ప్రాంతాలకు చేరుకోగా, స్థానికులు ఫోన్ చేయడంతో వెంటనే అప్రమత్తమై వరద నీటిలో చిక్కుకున్న 110 కుటుంబాలను రెవెన్యూ అధికారులు, పోలీసులు కాపాడడం జరిగిందన్నారు. మరొక కుటుంబం మిద్దెపైకి చేరుకోవడంతో వారిని అనంతపురం ఫైర్ స్టేషన్ నుంచి ల్యాడర్ తెప్పించి కాపాడడం జరిగిందన్నారు.



**అనంతపురం, అక్టోబర్ 24 మనం బ్యూరో :** మరో నాలుగు కాలనీలు, రామకృష్ణ కాలనీ చుట్టుపక్కల రెండు కాలనీలు, ఒక ఒక స్కూలులోకి నీరు చేరగా, మూడు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 375 మంది వరద బాధితులను అక్కడికి తరలించి వారికి భోజన సదుపాయం కల్పించామన్నారు. వరద బాధితులకు

మిగతా 2లో

## అమరుడైన కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సై



**తనకల్లు, అక్టోబర్ 24 (మనంన్యూస్):** మండల పరిధిలోని కొర్తికోట గ్రామానికి చెందిన దివంగత ఆర్ మల్లికార్జున నాయుడు 2013లో తనకల్లు మండలంలోరోడ్డు యాక్సిడెంట్లో చనిపోయిన విషయం తెలుసుకున్న మండల ఎస్సై గోపి గురువారం అయిన సమాధి వద్దకు వెళ్లి నివాళలు అర్పించారు. అనంతరంఅమరుడుఅయినటువంటిమల్లికార్జుననాయుడు కుటుంబ సభ్యుల తో కొంతసేపు యోగక్షేమాలు, అదేవిధంగా తల్లిదండ్రుల బాధను ఎస్సై వద్ద విలపించుకొన్నట్లు సమాచారం. ఎస్సై మాట్లాడుతూ::- పోలీస్ డ్యూటీలో చేరిన కొద్దిరోజులు గడవకముందే మంచి ప్రశంసలు అందుకున్న పోలీస్ కానిస్టేబుల్కొర్తికోటగ్రామానికిమల్లికార్జున నాయుడు 2013లో యాక్సిడెంట్లో మన మండలంలో చనిపోయిన విషయం తెలుసుకున్నాను, ఆ కుటుంబానికి తమ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఆయన సమాధికి వెళ్లి నివాళులర్పించడం జరిగిందని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొర్తికోట గ్రామస్తులు, తనకల్లు కానిస్టేబుల్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సత్య సాయి జిల్లా డిఇఓ బదిలీ



**పుట్టపర్తి అక్టోబర్ 24 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న మీనాక్షిని గురువారం బదిలీ చేసినట్లు ఉత్తర్వులు వెలువడినట్లు తెలిపారు. ఈమెను ప్రొద్దుటూరు డిప్యూటీ డిఈఓగా బదిలీ చేసినట్లు తెలిసింది. శ్రీ సత్యసాయి జిల్లా ఇన్చార్జ్ డీఈవోగా క్రిష్టప్ప ను నియ మించి నట్లుతెలిసింది. గతంలో ఉన్న డీఈవో మీనాక్షి వివాదాస్పదఅధికారిగాపేరు తెచ్చుకున్న నేప థ్యంలోఈబదిలీఅనివారమైనట్లు తెలుస్తోంది.

## రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు తొలగింపు



**సింగనమల అక్టోబర్ 24 మనంన్యూస్ :** ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాలమేరకు గురువారం సింగనమల మండల కేంద్రంలోని మరువ కొమ్మ వద్ద నుండి గోవిందరాయనపేట గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంప చెట్లను ఎంపీడీవో నిర్మల కుమారి. గ్రామ సర్పంచ్ నాగ మునెమ్మ జెసిబితోతొలగిస్తున్నట్లువారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. వర్షాలకు విపరీతంగా పెరిగి రోడ్డుకు అడ్డంగా ఉన్న కంపచెట్లుతొలగిస్తుండడంతోగ్రామస్తులు.ప్రయాణికులుహర్షం వ్యక్తం చేశారు.

## వాలీబాల్ ఆటగాళ్లకు టీ షర్టు అందజేత

– జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ



**బుక్కపట్నం అక్టోబర్ 24 మనంన్యూస్ :** బుక్కపట్నం డిగ్రీ కాలేజ్ ,పుట్టపర్తి మంగళకర డిగ్రీ కాలేజ్ వాలీబాల్ ఆడుతున్నటువంటి ఇరు జట్లకు టీషర్ట్ అందించిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ టీ షర్టు అందజేశారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగించి వారి చదువులు ఉన్నతంగా ఉండాలని, ఫైనల్లో మన ప్రాంత విద్యార్థులు గెలుపొంది మన ప్రాంతానికి మంచి పేరు తేవాలని,మనస్ఫూర్తిగా కోరుకుంటూ, వాలీబాల్ జట్లకు టీషర్ట్స్ ఇచ్చినందుకునాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలోబుక్కపట్నం డిగ్రీ కళాశాల ఆవరణలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సకాలంలో స్పందించి భారీ నష్టాన్ని అరికట్టాం

మొత్తం 1,995 ఆహార పొట్లాలు, 560 బిస్కెట్ ప్యాకెట్లను, 5,535 వాటర్ ప్యాకెట్లను, 620 మందికి పాలు అందించడం జరిగిందన్నారు. అలాగే 361 మందికి పైగా వరద బాధితులకు ఒక్కో కుటుంబానికి బియ్యం, కంది బేడలు, పామోలిన్, ఉల్లిగడ్డలు, బంగాళా దుంపలు అందివ్వడం జరిగిందని తెలిపారు. వర్షాల వల్ల జిల్లాలో 456.92 హెక్టార్లలో వ్యవసాయ పంటలు నష్టమై రూ.2.66 కోట్లు, ఉద్యాన పంటలకు సంబంధించి 68.20 హెక్టార్లలో రూ.73.19 లక్షలు, నాలుగు లక్షల విలువగల 40 కచ్చా ఇళు కూలి పోవడం జరిగిందన్నారు.రెండు పశువులు, 10 లక్షల రూపాయల విలువగల 100 మేకలు నష్టపోగా, వాటికి సంబంధించి ప్రాథమిక అంచనా వేయడం జరిగిందన్నారు. 48 గంటలు వరద నీటిలో చిక్కుకొని ఉన్న వారికి ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యావసర సరకులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.భారీ వర్షాలు, వరదలకు సంబంధించి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, విపత్తు నిర్వహణ శాఖ డైరెక్టర్ కు ఎప్పటికప్పుడు నివేదించడం జరిగిందన్నారు. తాము వరద సమాచారాన్ని తెలుసుకుంటూ ప్రజలను, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసామన్నారు.దీనితో ప్రాణనష్టాన్ని నివారించ గలిగామన్నారు. శుక్ర, శనివారాల్లో ఇళ్ల నష్టానికి సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి అంచనాలను రూపొందించి తమకు తెలియజేస్తార న్నారు. ఈనెల 26న నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. వరద బాధితుల ఆధార్ లింక్ కలిగిన బ్యాంక్ ఖాతాలకు నేరుగా పరిహారం జమ చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించి నష్టపరిహారాన్ని అంచనా వేయడంలో నియమ నిబంధనలు పాటించాల్సి ఉందన్నారు.ఆ మేరకు అధికారులు నష్ట పరిహారం నివేదికలు అందించిన తర్వాత వారికి కూడా నష్టపరిహారం అందజేస్తామన్నారు. వాగులు,వంక పోరంబోకు భూముల ఆక్రమణలపై రెవెన్యూ, మున్సిపల్, సివిల్ సప్లైస్, సర్వే శాఖలతో జాయింట్ సర్వే చేస్తామన్నారు. వరదలతో ఇల్లు నష్టపోయిన బాధితులకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అర్హత మేరకు ఇళ్లను మంజూరు చేయడానికి సంబంధించి నష్టాన్ని అంచనా వేయడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన వారికి ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నుంచి తనకు ఆదేశాలు అందాయన్నారు. జిల్లాలో అనుకున్న మేరకు వర్షం కురవనప్పటికీ భైరవానితిప్ప ప్రాజెక్టు నుంచి 800 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోందన్నారు. కర్ణాటకలో కురిసిన భారీ వర్షాల వల్ల 5,000 క్యూసెక్కులు, 2,000 క్యూసెక్కులు నీరు జిల్లాకు వస్తోందన్నారు. చాగల్లు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడం జరిగిందని, చిత్రావతి రిజర్వాయర్ ఇంకా వరద నీరు రాలేదన్నారు.హగరి, పెన్నా, చిత్రావతి, పండమేరు వంక పరివాహక ప్రాంతాల్లో ఇంకా వర్షం కురిస్తే ప్రవాహం పెరుగుతుందన్నారు.ఈ విషయమై జిల్లాలో ప్రజలందరినీ అప్రమత్తం చేయడం జరుగుతోందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమణలు ఉంటే వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. నడిమి వంక, మరువ వంక పైభాగాన ఉపాధి హామీ కింద నీటి సంరక్షణ పనులు చేపట్టేందుకు ఒకసంవత్సరంలోపుచర్యలుతీసుకునేలా ప్రణాళి కలురూపొందించామన్నారు.విలేకర్ల సమావేశంలో అనంతపురం ఆర్డీఓ వసంతబాబు, డిపిఎం ఆనంద్, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టించిన ప్రిన్సిపాల్

విద్యార్థులు, బొమ్మనహల్ గ్రామస్తులు తెలిపారు. వీరికి వేతనాలు నాలుగు మాసాల నుండి ప్రిన్సిపాల్ మోహన్ కుమార్ లెక్చలర్ల వారి ఖాతాల్లోకి జమ అయ్యేలాసహకరించారని,సుమారు 80 వేల రూపాయలు ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టించిన ప్రిన్సిపాల్ ఇటు విద్యార్థులకు విద్యాబోధన లేక, అటు ప్రభుత్వనిధులుదుర్వినియోగంఅయినాయనిస్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు. కంచె చేను మేస్తే కావలి ఎవరన్నా రీతిగా ప్రభుత్వ నిధులను, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దవలసిన మేధావి వర్గం ఇలా ప్రభుత్వ నిధులు దుర్వినియోగంపైప్రజలుపలు విధాలుగా విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. కళాశాలకు వచ్చే మెయింటెనెన్స్ నిధులు డ్రా చేశారు పనులు చేయలేదని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. కళాశాలలో సిసి కెమెరాలు పనిచేయకుండా చేశారని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాలని లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కళాశాలకు సీసీ కెమెరాలు మంజూరు చేస్తే అవి పని చేయకుండా చేయడం ఎంతవరకు సబబు అని స్థానికుల ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా గత మూడు మాసాల నుంచి కళాశాలలో బిస్లరీ ప్లాంట్ పనిచేయడం లేదని విద్యార్థులుతెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చర్యలు తీసుకుని నిధులు దుర్వినియోగంఅయినవాటినిరికవరీ చేయాలని, కళాశాలకు హాజరుకాకుండా ఉన్న లెక్చలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, విద్యార్థి విద్యార్థినీల తల్లిదండ్రులు కోరుచున్నారు. పై విషయమై ప్రిన్సిపల్ మోహన్ కుమార్ ని వివరణ కోరగా అలాంటివి చేయలేదని దాటివేశారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన ధర్మవరం విద్యార్థి



**ధర్మవరం అక్టోబర్ 24 మనంన్యూస్ :** రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ధర్మవరం రూప రాజా పి.సి.ఎం.ఆర్. పాఠశాల విద్యార్థి గ్రందే వెంకట అభిషిక్త్ ఎంపిక అయ్యారు.స్కూల్ గేమ్స్ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన అండర్ 17 హాకీ పోటీలలో ధర్మవరంకు సమీపం లోని నాగలూరు వద్దగలరూపా రాజా పి.సి.ఎం.ఆర్. పాఠశాల పదవ తరగతి విద్యార్థి గ్రంధే వెంకట అభిషిక్త్ ప్రతిభ కనబరిచి నెల్లూరులో నవంబర్ 3 నుంచి జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు అనంతపురంజిల్లాజట్టుతరపునఎంపిక య్యాడు.ఈసందర్భంగాపాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ హాకీ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్య సాయి జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మనోబంధు సేవలు ప్రారంభం

**సత్యసాయి జిల్లా అక్టోబర్ 24 మనంన్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో, బుద్ధిష్ట్ కల్చరల్ సొసైటీ అధ్యక్షులు పిల్లా కుమారస్వామి అధ్యక్షతన, కడప జిల్లా మనోబంధు కన్వీనర్ శివారెడ్డి సలహాలతో బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రి ప్రాంగణం నందు రహదారి మానసిక బాధితుల పునరావాస కార్యక్రమాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సేవా కార్యక్రమాలకు సత్యసాయి జిల్లా కన్వీనర్గా సత్య నిర్ధారణ ఎంపికయ్యారు. కడప ప్రభుత్వ మానసిక వైద్యశాల నందు గత కొన్ని నెలల నుండి చికిత్స పొందుతున్న రహదారి మానసిక బాధితునికి ప్రత్యేక చికిత్సల నిమిత్తం ఆర్డిటి ఆస్పత్రి నందు చేర్పించడం ద్వారా మన బంధు సేవలు ప్రారంభమైన జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలో ఎవరైనా మానసిక బాధితులు ఉంటే 949401 8465 అనే నెంబర్కు ఫోన్ చేసి సంబంధిత సమాచారం మా కన్వీనర్ సత్య నిర్ధారణకు తెలియజేయాలని తెలిపారు. కుమారస్వామి మాట్లాడుతూ... బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలి అందరికి అనువుగా ఉంటుంది ఇక్కడ రెడ్ క్రాస్ వారు మనోబంధు



వైద్యశ్రమం ఏర్పాటు చేస్తే ఆంధ్ర ప్రదేశ్ లోని రహదారి మానసిక బాధితులకు చికిత్సలు అనంతరం ఇక్కడ చేర్చవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ ధర్మవరం ఉప శాఖ చైర్మన్ డాక్టర్ నరసింహులు, కార్యదర్శి శివయ్య, లైఫ్ నెంబర్ కొండయ్య, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో చేతికి అందిన పంట నీటిపాలు

**లేపాక్షి అక్టోబర్ 24 మనంన్యూస్ :** అకాల వర్షాలతో చేతికి వచ్చిన పంట నీటిపాలు కావడంతో దిక్కుతోచని స్థితిలో రైతన్న మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువ రైతు నరసింహారెడ్డి తనకున్న 2ఎకరాల పొలంలో వరి సాగుచేసాడు కొద్దీ రోజులలో పంటను కోయడానికి సిద్ధంగా ఉన్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలతో పంట మొత్తం నెలకొరిగి పంట నష్టం వాటిల్లడంతో పంట సాగుకు పెట్టిన పెట్టబడి కూడా రావడం కష్టం మారింది.మండల వ్యాప్తంగా పదుల సంఖ్యలో వరి సాగుచేస్తున్న రైతుల పరిస్థితి అకాల వర్షాలతో కన్నీటి పర్వంలో ఉన్నారు.వర్షానికి నెల కూలిన వరి పంట చూపుతున్న యువరైతు..



# లక్ష్యసాధనకు కృషి చేద్దాం

ప్రతి పౌరుడికి సురక్ష, జీవనజ్యోతి భీమా ▪ గ్రామస్థాయి నుంచి అధికారులు పనిచేయాలి
తాగునీటి ఆర్వో ప్లాంట్ బ్యాంకర్లు కృషి చేయండి ▪ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, అక్టోబర్ 24 (కలెక్టరేట్ ) మనంన్యూస్** : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన(( పిఎం ఎస్‌బివై ), ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ( పీఎంకెజెబివై ) పథకాలు మారుమూల గ్రామాలలోని ప్రతి ఒక్కరికి సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో లీడ్ బ్యాంకు మేనేజర్, వివిధ బ్యాంక్ కోఆర్డినేటర్స్, డిఆర్డిఏ, పంచాయతీ రాజ్, నాబార్డ్, ఫిషరీస్, పశుసంవర్ధక అధికారులతో ప్రత్యేక డి.ఎల్.సి.సి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన( పి ఎం ఎస్ బి వై ) మరియు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ( పి ఎం జె బి వై ) అక్టోబర్ 15 నుంచి వచ్చే ఏడాది జనవరి 15 వరకు అమలవుతున్న పథకాలను ప్రతి గ్రామపంచాయతీలోని మారుమూల ప్రజలైన ప్రతి ఒక్కరికి చేరే విధంగా సంబంధిత శాఖల సమన్వయంతో కృషి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మండల ప్రత్యేక అధికారుల దీనిపై అనునిత్యం పర్యవేక్షించే విధంగా చూడాలన్నారు. మండల ప్రత్యేక అధికారుల వాట్సప్ గ్రూప్ నందు ఎల్.డి.ఎంను యాడ్ చేయాలన్నారు. ఈ పథకాలకు సంబంధించి అవసరమన్న గ్రామాలలో జిల్లా పంచాయతీ అధికారి ద్వారా పంచాయతీ సెక్రటరీలను, వ్యవసాయ శాఖకు సంబంధించిన అగ్రికల్చర్ అసిస్టెంట్ లను కూడా వినియోగించు కోవాలని ఎల్డిఎంకు జిల్లా కలెక్టర్ సూచించారు. డిఆర్డిఏ ద్వారా స్వయం సహాయక సంఘాల వారిని కూడా ఈ పథకాలలో భాగస్వాములుగా చేసి జిల్లాలో ఎక్కువమందికి లాభం చేకూరే విధంగా చేయాలన్నారు. దీనికి సంబంధించి ప్రతివారం నివేదికలు పంపించాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. జిల్లాలో నవంబర్ 19 లోగా మీకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయు విధంగా వివిధ బ్యాంక్ కోఆర్డినేటర్స్, సంబంధిత అధికారులు నివేదికలు రూపొందించుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. గ్రామాలలో ఇప్పటి వరకు ఈ పథకాలు చేరని గ్రామాలను, ప్రజలను గుర్తించి వారందరికీ ఈ రెండు పథకాలు 100 శాతం పూర్తి చేయు విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ఉన్నటువంటి 30 బ్యాంకులకు సంబంధించిన నోడల్ ఆఫీసర్ ఒక్కొక్క బ్యాంకు నుండి ఒక్కొక్కరు మాత్రమే ఉండేవిధంగా వాట్సాప్ గ్రూప్ ను తయారు చేయాలన్నారు. గతంలో జరిగిన డిఎల్సిసి సమావేశంలో సిఎస్ఆర్ లో భాగంగా కొన్ని గ్రామాలలో త్రాగునీటి ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేసే విధంగా బ్యాంకులను కోరడం జరిగిందని, ఇది ప్రజలకు లాభం చేకూరే విధంగా ఉంటుందని, త్రాగునీటి ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసే విధంగా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీఎం జెజెబివై (ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన) పథకం అర్హత 18-50 సంవత్సరాలు, సేవింగ్స్ బ్యాంక్ ఖాతాతో పాటుగా ప్రీమియం మొత్తం 436 రూపాయలు గా సంవత్సరానికి చెల్లించాలని వివరించారు. బీమా మొత్తం 2 లక్షలు (మరణ ప్రయోజనం) వర్తిస్తుందని తెలిపారు. పీఎం ఎస్ బి వై(ప్రమాద బీమా) అర్హులు. 18-70 సంవత్సరాలు వయసున్నవారు సేవింగ్స్ బ్యాంక్ ఖాతా ప్రీమి యం 20 రూపాయలు సంవత్సరానికి చెల్లిస్తే బీమా మొత్తం 2 లక్షలు (ప్రమాద మరణం/వైకల్యం)వర్తిస్తుందని తెలిపారు. రెండు పథకాలు ప్రభుత్వ-మద్దతు గల బ్యాంకుల ద్వారా సాధారణ నమోదు ప్రక్రియ పొదుపు ఖాతా నుండి ప్రీమియం యొక్క ఆటో-డెబిట్ చేసుకోవచ్చన్నారు. అకాల మరణం లేదా వైకల్యం సంభవించినప్పుడు కుటుంబాలకు ఆర్థిక రక్షణ పొదుపు మరియు ఆర్థిక లాభం చేకూరే విధంగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశ అనంతరం లీడ్ డిస్టిక్ ఆఫీస్ అనంతపురం వారి ఆధ్వర్యంలో జిల్లాలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం, కేంద్ర ప్రభుత్వం బీమా పథకాలు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డి ఎంనరసింహారావు,డి.ఆర్.డి.ఏ పి.డి ఈశ్వరయ్య, ఫిషరీస్ డిడి శ్రీనివాస్ నాయక్, నాబార్డ్ డీడీఎం అనురాధ, పశుసంవర్ధక శాఖ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, వివిధ బ్యాంక్ కోఆర్డినేటర్స్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ప్రధాన అనుచరుడు పట్టణ అధ్యక్షులు మనోహర్ మృతి

అన్నివిధాలుగా అండగా ఉంటాం - ఎమ్మెల్యే రాజు ఇంచార్జ్ తిప్పేస్వామిలు



**మడకశిర, అక్టోబర్ 24,మనంన్యూస్:** మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి అతి ముఖ్య ప్రధాన అనుచరుడు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వాల్మీకి మనోహర్ అనారోగ్యంతో బెంగళూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. బెంగళూరు నుంచి పార్థివ దేహంను మడకశిరకు తీసుకొచ్చారు. మడకశిర టిడిపిలో తీవ్ర విషాదం నెలకొనింది. తన ముఖ్య అనుచరుడు మనోహర్ మరణ వార్త విన్న మాజీ ఎమ్మెల్సీ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.మను పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థించారు. ఎమ్మెల్యే రాజుతో పాటు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, తదితరులు కలసి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.కుటుంబ సభ్యుల పరామర్శించి ఓదార్చారు.ధైర్యంగాఉండాలనివారు మనోధైర్యం నింపారు. పట్టణ అధ్యక్షులు కుటుంబానికి పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటూ ఆదుకుం టామని వారు భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,వాల్మీకి సోదరులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.



## రక్తం పీల్చే నులిపురుగే హిమాంకస్

గొర్రెలు కడిగిన రైతులు నియమ నిబంధనలు పాటించాలి
పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్



**బెలుగుప్ప అక్టోబర్ 24 మనంన్యూస్ :** నీ గొర్రెల మందలో బొబ్బరోగం ( షీప్ పాక్స్ )కనిపిస్తుందా, నీ మందలో పారుడు రోగం( పిపిఆర్)కనిపిస్తూ ఉందా,నీ మంద బలహీనంగా ఉండి సరిగా మేపు తినడం లేదా, వీటన్నిటికీ మూల కారణం వ్యాధి నిరోధక శక్తి తగ్గడమే. నులిపురుగులు శరీరంలో ఉండడం వల్ల రక్తం పీల్చడం ద్వారా రక్తహీనత లేదా ఎనీమియా కి గురి కావడం వలన వ్యాధినిరోధక శక్తి తగ్గుతుంది. ఈనిన గొర్రెలు, చిన్న వయసు కలిగిన గొర్రె పిల్లల్లో, వృద్ధాప్యానికి చేరిన గొర్రెలు ఈ సమస్య అధికంగా కనిపిస్తుంది. గొర్రెలు మేకల్లో సర్వసాధారణంగా అబోమిజం అనే పొట్టలో హిమాంకస్ అనేటటువంటి ఒక నులిపురుగు ఉండి రక్తం పీల్చడం ద్వారా గొర్రెలు మేకలలో అనీమియా లేదా రక్తహీనత వలన జీవాలు రోగాల బారిన పడి మరణించేటటువంటి అవకాశం ఎక్కువ. ఈ పురుగును నివారించాలంటే ఐవర్ మెక్టిన్,ఫేన్బెండజోల్ ,లెవామీసోల్ , క్లోజ్ ఆంటెల్, అనే మందులు వాడాలని ఆయన తెలిపారు. నేడు కాల్వపల్లి గ్రామంలో 1788 నట్టల నివారణ మందు త్రాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి రవితేజ పాల్గొన్నారు.

## ఉద్యాన వన పంటలలో క్రీడ పురుగుల నివారణపై అవగాహన సదస్సు

కళ్యాణ్ దుర్గం ఉద్యానవన శాఖ అధికారి కృష్ణ తేజ - ఉద్యానవన శాస్త్రవేత్త వై యుగంధర్

**బెలుగుప్ప అక్టోబర్ 24 మనంన్యూస్ :** ఉద్యానవన పంటలలో చీడపురుగుల నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు కళ్యాణదుర్గం ఉద్యానవన శాఖ అధికారి కృష్ణ తేజ మరియు ఉద్యానవన శాస్త్రవేత్త యుగంధర్లు హాజరయ్యారు. మండలం పరిధిలోని బుదిగుమ్మ రామసాగరం గ్రామలా నందు కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి ఎం కృష్ణ తేజ వై యుగంధర్ ఉద్యాన శాస్త్రవేత్త, (కృషి విజ్ఞాన కేంద్రం) క్షేత్రస్థాయిలో పర్యటించారు.



ఇందులో భాగంగా ప్రస్తుతం అధిక వర్షాలకు ఉద్యాన పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చీడపీడ నివారణ మరియు యాజమాన్య పద్ధతులు గురించి ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్ రైతులకు వివరించడం జరిగింది. అలాగే ఉద్యాన అధికారి ఎం.కృష్ణ తేజ గారు ఉద్యాన శాఖ అమలు చేసే పథకాల గురించి మరియు ఎవరైతే ఏప్రిల్ తర్వాత అరటి, బొప్పాయి నాటుకొని ఈ పంట నమోదు చేయించుకుని ఉంటారు వాళ్లకి ఒకహెక్టార్ చొప్పున తైవాన్స్ ప్రేయర్లు (హోండా ఫోర్(స్ట్రోక్)ఉద్యానశాఖవారురాయితీ అందిస్తు న్నారని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలనితెలపడంజరిగింది. కార్యక్ర మంలో ఆర్ఎస్కేసిబ్బందిగ్రామ రైతులు పాల్గొన్నారు..

## అంగన్వాడీ ఆయా పోస్ట్లకు ఇంటర్వ్యూ లు

**కళ్యాణదుర్గం అక్టోబర్ 24 మనంన్యూస్ :** అంగన్వాడి ఇంటర్వ్యూలు నిర్వహించినజిల్లాఅసిస్టెంట్‌కలెక్టర్ కళ్యాణదుర్గం ఇంచార్జ్ రెవెన్యూ డివిజనల్ అధికారి బి.వినూత్న, ఐ.ఏ.యస్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం కళ్యాణదుర్గం నందు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మరియు కళ్యాణదుర్గం ఇంచార్జ రెవెన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యర్యంలో అంగన్వాడీ ఆయా పోస్ట్ లకు ఇంటర్వ్యూలునిర్వహించడంజరిగినది. కార్యక్రమంలో పి.డి. ఐసిడిఎస్, డిఎంహెచ్వోసంబంధిత సీడీపీఓ అధికారులు అధ్యక్షత వహించడం జరిగినది



## గంగమ్మకు జలహారతి ఇచ్చిన ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు

కాలువ కుడి ఎడమ కాలువలకు నీటిని వదిలిన ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం అక్టోబర్ 24 మనంన్యూస్ :** ముఖ్యమంత్రి దగ్గర నిధులు తీసుకువచ్చి బీటీపీ కాలువ పనులు పూర్తి చేస్తాం ఎమ్మెల్యేలు సురేంద్రబాబు ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు కళ్యాణదుర్గం రాయదుర్గం నియోజకవర్గాల జీవనాడి బీటీపీ పూర్తి స్థాయిలో నిండి ఉండటంతో ఇప్పటికే అధికారులు రెండు గేట్లు ఎత్తి నీటిని దిగువన హగరి నదికి వదులుతుండగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు రాయదుర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు బీటీపీ క్రస్ట్ గేట్ల వద్ద కుడి ఎడమ కాలువల వద్ద గంగమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం కుడి కాలువ వద్ద తూము గేటు పైకి లేపి నీటిని బ్రహ్మసముద్రం మండలంలోని కాలువలకు ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్ర బాబు కాలువ శ్రీనివాసులు విడుదల చేయడం జరిగింది.అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ బీటీపీ డ్యామ్ నుంచి కుడి కాలువకు నీటిని వదలడం నా అదృష్టంగా బావిస్తునని అన్నారు ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు బీటీపీ డ్యామ్‌కు 2 టిఎంసిల నీళ్లు వచ్చాయని చాలా సంతోషాదా యకమన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గరకు వెళ్లి ఎమ్మెల్యేలు కలిసివెళ్లి బీటీపీ కాలువలకు నిధులు తీసుకువచ్చి నిత్యం బీటీపీకి నీళ్లు వచ్చేలా చూస్తాని తెలిపారు

# ఇళ్ల నిర్మాణాలలో అవినీతికి పాల్పడిన వారిని వదిలేది లేదు

- రాక్రీట్‌తో పాటు మిగిలిన సంస్థలపై విచారణ జరుగుతోంది
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్లు అందాలి
- వంకల పరిధిలో ఇళ్ళు నిర్మించుకున్న వారి పరిస్థితి ఏంటి
- వారికి శాశ్వత పరిష్కారం చూపించలేమా..? పరిటాల సునీత
- హౌసింగ్ అధికారులతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సమావేశం
- కొడిమి జర్నలిస్ట్ కాలనీలో ఏర్పడిన వివాదంపై ఎమ్మెల్యే సునీత ఆరా



**రాప్తాడు, అక్టోబర్ 24, మనంన్యూస్:** పేదల ఇళ్ల నిర్మాణాల పేరుతో గత ఐదేళ్లలో అవినీతికి పాల్పడిన వారిని వదిలేది లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు ఎంపిడిఓ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ అధికారులు తదితరులతో సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గృహ నిర్మాణ స్థితిగతులపై సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్ ఎంత వరకు జరిగింది, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-బి.ఎల్.సి. హౌసింగ్ కార్యక్రమం గురించి ఆరా తీశారు. ఎన్టీఆర్ హౌసింగ్ కింద 2016 నుండి 2019 వరకు పెండింగ్ లో ఉన్న ఇళ్లను మొబైల్ యాప్ లో సర్వే చేయటం, 2021 నుంచి 2024 వరకు మంజూరై పూర్తయినవి, ఇంకా పనులు జరుగు తున్నవి, మొదలుకానివి వాటి గురించి వివరాలు అడిగారు. గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో జరిగిన దోపిడీ గురించి ప్రధానంగా ప్రస్తా వించారు. ఆలమూరు, రాచానపల్లి కాలనీలలో రాక్రీట్ సంస్థ ఇళ్లు నిర్మించేలా అనుమతులు ఇచ్చారని.. కానీ ప్రకాష్ రెడ్డికి చెందిన ఆ సంస్థ అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడిందన్నారు. దీనిపై విజిలెన్స్ విచారణ జరుగుతోందన్నారు. అనంతపురం శివారు కాలనీలలో ఇళ్లు లేని పేదలకు కాకుండా కార్లలో వచ్చే వారికి, వైకాపా నాయకులు, కార్యకర్తలకు, బినామీలకు ఇళ్లు ఇచ్చారని ఎమ్మెల్యే సునీత అన్నారు.ప్రతి గ్రామంలో, కాలనీలో, ఇళ్లు పొందిన లబ్ధిదారులలోచాలామంది వాటిని అమ్ముకున్నారని మొత్తం అన్ని అంశాల మీద సమగ్రంగా విచారణ చేయాలని అధికారులకు ఆదేశించారు. మరోవైపు పండమేరు వంక, నడిమివంకలో పట్టాలు లేకుండా ఇళ్లు నిర్మించుకున్న వారి పరిస్థితి ఏంటి...? వారికి సహాయం చేయడానికి ఇతర మార్గాలు ఉన్నాయా? పండమేరు వంక సరి హద్దులు గుర్తించే అవకాశం ఉందా? లే అవుట్లో లబ్దిదారులకు ఎంత స్థలం కేటాయించారు వంటి అంశాల గురించి అధికారులతో చర్చించారు. భారీ వర్షాలు వచ్చిన ప్రతిసారి.. వీరు నష్టపోతున్నారని వీరికి కచ్చితంగా శాశ్వత పరిష్కారం చూపే విధంగా హౌసింగ్, రెవెన్యూ అధికారులు చొరవ చూపాలన్నారు. అసలు ఇలాంటి చోట ఎవరు పట్టాలిచ్చారు... ఇక్కడ స్థలాలు విక్రయాలు చేసింది ఎవరు అన్న అంశాలపై కూడా విచారణ చేయాలన్నారు. ఇందులో ఎవరు ఉన్నా ఉపేక్షించకుండా చర్యలు తీసుకునే విధంగా.. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు..

**కొడిమి జర్నలిస్ట్ కాలనీలో జరుగుతున్న వివాదంపై విచారణ చేయండి :** ఈ సమావేశంలో కొడిమి జర్నలిస్ట్ కాలనీకి సంబ ంధించిన అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఇక్కడ ఎంతమందికి పట్టాలిచ్చారు...? ఎంతమంది నివాసంలో ఉన్నారు..? ఇళ్లు నిర్మించుకుంటున్న వారు ఎవరు..? ఇందులో జర్నలిస్టులు ఎంత మంది...? వంటి సమగ్రమైన వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారుల ప్రమేయం కూడా లేకుండా ఇళ్ల పట్టాలు ఇస్తామని ఇతరులు ప్రకటించడం ఏంటని, అలాగే ఇళ్ల నిర్మాణాలు జరగడం ఏంటని ప్రశ్నించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలతో పాటు ఇళ్ల నిర్మాణాలు జరిగే అవకాశాలను చూడాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల పేరుతో గత ఐదేళ్లలో అవినీతికి పాల్పడిన వారిని వదిలేది లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు ఎంపిడిఓ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ అధికారులు తది తరులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు పాల్గొ న్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గృహనిర్మాణ స్థితిగతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్ ఎంత వరకు జరిగింది, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-బి.ఎల్.సి. హౌసింగ్ కార్యక్రమం గురించి ఆరా తీశారు. ఎన్టీఆర్ హౌసింగ్ కింద 2016 నుండి 2019 వరకు పెండింగ్ లో ఉన్న ఇళ్లను మొబైల్ యాప్ లో సర్వే చేయటం, 2021 నుంచి 2024 వరకు మంజూరై పూర్తయినవి, ఇంకా పనులు జరుగుతున్నవి, మొదలుకానివి వాటి గురించి వివరాలు అడిగారు. గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో జరిగిన దోపిడీ గురించి ప్రధా నంగా ప్రస్తావించారు. ఆలమూరు, రాచానపల్లి కాలనీలలో రాక్రీట్ సంస్థ ఇళ్లు నిర్మించేలా అనుమతులు ఇచ్చారని.. కానీ ప్రకాష్ రెడ్డికి చెందిన ఆ సంస్థ అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడిందన్నారు. దీనిపై విజిలెన్స్ విచారణ జరుగుతోందన్నారు. అనంత పురం శివారు కాలనీలలో ఇళ్లు లేని పేదలకు కాకుండాకార్లలోవచ్చే వారికి, వైకాపా నాయకులు, కార్యకర్తలకు, బినామీలకు ఇళ్లు ఇచ్చారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ప్రతి గ్రామంలో, కాలనీలో, ఇళు పొందిన లబ్దిదారులలో చాలామంది వాటిని అమ్ముకున్నారని మొత్తం అన్ని అంశాల మీద సమగ్రంగా విచారణ చేయాలని అధికారులకు ఆదేశించారు. మరోవైపు పండమేరు వంక, నడిమివంకలోపట్టాలులేకుండా ఇళ్లు నిర్మించుకున్న వారి పరిస్థితి ఏంటి...? వారికి సహాయం చేయ డానికి ఇతర మార్గాలు ఉన్నాయా? పండమేరు వంక సరిహద్దులు గుర్తించే అవకాశం ఉందా? లే అవుట్లో లబ్దిదారులకు ఎంత స్థలం కేటాయించారు వంటిఅంశాల గురించి అధికారులతో చర్చించారు. భారీ వర్షాలు వచ్చిన ప్రతిసారి.. వీరు నష్టపోతు న్నారని వీరికి కచ్చితంగా శాశ్వత పరిష్కారం చూపే విధంగా హౌసింగ్, రెవెన్యూ అధికారులు చొరవ చూపాలన్నారు. అసలు ఇలాంటి చోట ఎవరు పట్టాలిచ్చారు... ఇక్కడ స్థలాలు విక్రయాలు చేసింది ఎవరు అన్న అంశాలపై కూడా విచారణ చేయాలన్నారు. ఇందులో ఎవరు ఉన్నా ఉపేక్షించకుండా చర్యలు తీసుకునే విధంగా.. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు..



## సిఎం చంద్రబాబును కలసి దీవెనలు అందుకున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న,యువనాయకుడు సునీల్



**మడకశిర, అక్టోబర్ 24,మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అమరావతి సచివాలయంలో మడకశిర మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న, తెలుగుదేశం పార్టీ యువనాయకుడు డాక్టర్ సునీల్ కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలసి దీవెనలు అందుకు న్నారు. ఈ సందర్భంగా వారు తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అదే విదంగా నేడో రేపో రెండవ విడతగా రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు జాబితా విడుదల కానున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న, తనయుడు సునీల్ లు చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలసి పెద్దాయన ఆశీస్సులు అందుకోవడం విశేషం. మడకశిరలో పార్టీ అభివృద్ధికి అందరు కలసి కట్టుగా సమన్వయంతో పాటుపడాల్సిందిగా తండ్రి, తనయుడులకు చంద్రబాబు పలు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెల్సింది.

## విజయవాడ వరద బాధితులకు విరాళం

**- హిందూపురం జోన్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం సభ్యులు**



**మడకశిర,అక్టోబర్24,మనంన్యూస్:** ఇటీవలే విజయ వాడలో సంబవించిన వరద బాధితుల సహాయార్థం హిందూపురం జోన్ ప్రవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో యాజమాన్యం సభ్యులుకలసి అమరావతి సచివాలయంలో సిఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలసి రూ 5లక్షలు విరాళం చెక్ ను అందించినట్లు హిందూపురం జోన్ ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం సంఘం నాయకుడు మడకశిర నియోజక వర్గం, కదిరేపల్లి సెంట్ అన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల పీడీ కరియన్న లు తెలిపారు.ఈ సందర్బంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ విరాళం చెక్ అందుకున్న సీఎం చంద్ర బాబు హిందూపూర్ జోన్ ప్రైవేట్ పాఠశాలల యజమాన్య సబ్యుల దాతృత్వాన్ని అభినందించారన్నారు.ఈ కార్య క్రమంలో ప్రవేట్ పాఠశాల అసోసియేషన్ అధ్యక్షుడు పిఎస్ శ్రీనివాసులు, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి రియాజ్, సభ్యులు నందకుమార్, ప్రసాద్, మూర్తి, గోవిందరాజులు, అకిబ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు ఎక్కడున్నాడో తెలుసా?

**- దైవ చింతనతో ధర్మాన్ని కాపాడండి**





**మడకశిర, అక్టోబర్ 24,మనంన్యూస్:** అందమైన జీవితం అందరికీ ఉండదు! కానీ మన స్ఫూర్తిగా అభిమానం పంచే వాళ్ళుంటే ఆ లోటు తెలి యదు.భార్య అలక తీర్చే భర్త, భర్త అలసట అర్థం చేసుకొనే భార్య, ఎన్ని అపార్థాలు వచ్చినా అర్థం చేసుకొని ముందుకు సాగిపోయే బంధమే.. వివాహ బంధం!మనిషి ఏదైనా నమ్మితే పూర్తిగా నమ్మాలి, "లేదా" పూర్తిగా నమ్మకుండా ఉం డాలి. అంతేగానీ సగం సగం నమ్మకాలు ఎప్పుడూ ప్రమాదమే.మనిషికి ఆశ ఎక్కువ.. నచ్చిన ప్రతీదీ కావాలంటుంది మనసు. కానీ కాలం ఎవరికి ఏమి ఇవ్వాలో అదే ఇస్తుంది!మనిషి జీవితం రైలు ప్రయాణం వంటిది. ధనవంతుడు.. ఎ సి బోగీలో వెళ్తాడు, మధ్యతరగతి వాడు స్లీపర్ క్లాస్ బోగీలో వెళ్తాడు, పేదవాడు సాధారణ బోగీలో వెళ్తాడు.కానీ ఎలా ప్రయాణం చేసి వెళ్ళినా అందరూ చేరవలసిన గమ్యానికే చేరతారు. అందరూ దిగేది ఒక ప్లాట్ ఫాం మీదకే. రైలు ఎక్కి ప్రయాణం చేస్తున్నంత వరకే ఈ తేడాలు.అలాగే జీవితం కూడా అంతే. ఈ శరీరంలో ప్రాణం ఉన్నంతవరకే ఈ తేడా లు. అది గ్రహించుకుని ధన-పేద బేధం లేకుండా అం దరితో కలిసి మెలిసి, ఒకరికొకరు సహాయ సహకారాలు చేసుకుంటూ సంతోషంగా బ్రతకడం అలవాటు చేసు కుంటే అందరూ ఏసీ బోగీ లో ప్రయాణం చేస్తున్నంత ఆనందంగా గడిచిపోతుంది.మనకి డబ్బుందికదా అని దేవుడికి ఇస్తే పుణ్యం వస్తుంది అనుకోవడం పొరపాటు. అదే పేద వాళ్ళకి పెడితే వాళ్ళు పొందే సంతోషంలో దేవుడుంటాడు. అది దేవుడికే ఇస్తున్నామనే భావన మనలో కలగాలి. అప్పుడే పేదవాడి కళ్ళల్లో కనిపించే ఆనందం మనకు తృప్తి, దేవుడి ఆశీర్వాదం మనకు లభిస్తుంది.మనం చేసే పని ఎంతమంది చూస్తున్నారు అన్నది ముఖ్యం కాదు! అది ఎంతమందికి ఉపయోగ పడుతుంది అన్నది ముఖ్యం.మంచి పని చేసేటప్పుడు మనిషి కనబడక్కరలేదు మంచితనం కనబడితే చాలు. ఇక్కడ మారాల్సింది మనిషి యొక్క మనసు, ఆలోచించే విధానం మంచిగా ఆలోచిస్తే అంతా మంచిగానే కనిపిస్తాయి,చెడుగాఆలోచిస్తే అన్నీ చెడుగానే అర్థమవు తాయి.అవసరం ఉన్నా.. లేకపోయినా ఒకేలా ఉండాలి. అవసరం కోసం నటించే బంధాలు ఎప్పటికీ శాశ్వితం కావు. అర్థం చేసుకొనే ఓర్పు, సర్దుకు పోయే నేర్పు , బాధ్యత గల మనస్సూ ఉంటే బంధం ఎప్పుడూ హృదయానికి దగ్గరగా ఉంటుంది.చదువు ద్వారా సంస్కారం, అనుభవం ద్వారా గుణపాఠం నేర్చుకున్న వారు జీవితంలో ఎప్పటికీ ఓడిపోరు. ఇదే జీవిత సత్యం! లోకా సమస్తా సుఖినోభవన్తు!రేపటి తరానికి బతుకు, భద్రత లతోపాటు భారతీయత కూడా నేర్పండి.

**సమాచార సేకరణ:**
**కె. సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు**

# సృజన మెరిసే ఆవిష్కరణలు అదిరే....

– విద్యార్థుల సృజనాత్మకతకు అద్దం పట్టిన నమూనాలు



**గుంతకల్లు అక్టోబర్ 24 మనంన్యూస్ :** ఆలోచింపజేసే ప్రదర్శనలతో ఆకట్టుకున్న డిగ్రీ విద్యార్థులు.వినూత్న ప్రయోగాలకు వేదిక. విద్యార్థి దశ నుంచే ప్రతిభకు మెరుగులు దిద్దుకుంటూ వినూత్నఆవిష్కరణలు దిశగా అడుగులు వేయాలని వక్తలు అన్నారు .గురువారం స్థానిక శ్రీ శంకరా నందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ప్రజ్వలన్ సృజన్ ఫెస్ట్ 20 24 పేరుతో ఫేస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పేస్ట్ విద్యార్థుల సృజనాత్మకతకు వేదికయ్యింది. విద్యార్థులు అనేక సరికొత్త ప్రాజెక్టులు రూపకల్పన చేశారు . ముందుగా కళాశాల డైరెక్టర్ పి. గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాండెంట్ కేసి హరి కుమార్ ,విశిష్ట అతిథిగా మాజీ ఫౌండర్ చైర్మన్ డి.ఏ నెట్టప్ప కుమారుడు ,ప్రస్తుత చైర్మన్, డి.ఏ.మురళీకృష్ణ ,ముఖ్య అతిథిగా డాక్టర్ సరోజమ్మ, కళాశాల కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ , విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రామకృష్ణ నాయుడు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, సువర్ణ దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కేసీ హరి ఫేస్ట్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కళాశాల విద్యార్థులు తమ సృజనతో రూపొంది చిన, కొత్త పద్ధతిలో ,ఎన్నో వినూత్న ప్రయోగా లకు వేదికగా నిలిచిందన్నారు. మేధస్సుకు పదును పెట్టి ఆహా అని పించే ఆవిష్కరణలు రూపొందించారన్నారు. కళాశాలలో సృజనాత్మకంగా తయారు చేసిన అన్ని నమూనాలు అబ్బురపరచా యన్నారు. విద్యార్థి దశ నుంచి ప్రతిభకు మెరుపులు దిద్దుకుంటూ వినూత్నఆవిష్కరణదిశగాఅడుగులు వేయాలన్నారు. విద్యార్థుల్లో పెరుగుతున్న వినూత్న ఆలోచనలకు ఈ ఫేస్ట్ అద్దం పడుతుందన్నారు .అన్ని విభాగాల విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలోని అన్ని విభాగాల అనుసంధానం పేరిట ప్రజ్వలన్ 20 24 పేరుతో ఈ ఫెస్ట్ నిర్వహించారు. ఈ నమూనాలు విద్యార్థులు కేవలం కొద్ది రోజుల వ్యవధిలోని ఆవిష్కరింప చేయడం చాలా అభినం దించదగిన విషయం అన్నారు .మంచి ప్రాజెక్టులు, నమూ నాలు చేసిన విద్యార్థినీ విద్యార్థుల ఆలోచనలు అద్భుతాలు సృష్టిస్తుందని చెప్పారు. ఇటువంటి ఫెస్టివల్ వలన విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెరుగుతుంది అని చెప్పారు. సుమారు వంద ప్రాజెక్టులు ప్రదర్శనలో విద్యార్థులు ఉంచారు . విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు నమూ నాలు చూడడానికి ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళా శాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ,శ్రీ శంకరానందగిరి స్వామి జూనియర్ కళాశాల, శస్త్ర జూనియర్ కళాశాల, సరస్వతి జూనియర్ కళాశాల విద్యార్థులు ,కేసి నారాయణ హై స్కూల్ విద్యార్థులు పోటెత్తారు .ఈ మేళాలో ప్రదర్శించిన విద్యార్థుల నమూనాలను ఆసక్తిగా తిలకించారు .పాఠశాలలు కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులు ఆయా అంశాలను తమ నోట్ పుస్తకాలలో నమోదు చేసుకున్నారు. విద్యార్థులు తయారుచేసిన నమూనాలు చూపర లను ఆకట్టుకున్నాయి . విద్యార్థులు తయారుచేసిన గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ ,యాసిడ్ రైన్, పిరియాటిక్ ఎలిమెంట్స్ ఆర్గనైజేషన్ ,ఫైర్ స్నేక్, సోడియం మెటల్ టెస్ట్, టీం బిల్డింగ్ ఆక్టివిటీ ,స్పార్ట్ లాంగ్ టర్మ్ గోల్డ్ సెట్టింగ్ ,విజన్, ఈవెంట్ మేనేజ్మెంట్ ,హోటల్ మేనేజ్మెంట్ , వివిధ దశల కంప్యూటర్ల ఆవిష్కరణలు, వివిధదేశాల రాజ్యాంగాలు, నాణ్యాలు పార్లమెంట్లు చట్టాలు, ,కామర్స్ విద్యార్థుల చేత రూపొందించబడిన అనేక రకాల బ్యాంకులు ,సెబి ,ఆర్బీఐవంటి ఎన్నో నమూనాలు ఆకట్టుకు న్నాయి. విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యాలను సృజనాత్మకతను వెలికితీయాలన్న సదుద్దేశంతోనేఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల డైరెక్టర్ పి గోపాల్ అన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు వెలికితీసేందుకే ఈ ఫేస్ట్ నిర్వహించామన్నారు. మునుముందు ఇలాంటికార్యక్రమాలు ఎన్నోనిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సురేష్ బాబు అధ్యాపకులు డాక్టర్ కే వెంకటేశ్వర్లు, డాక్టర్ గోపి, బి. కృష్ణయ్య, పి శ్రీనివాసులు డి వెంకటేశ్వర్లు రాకేష్ కురుపాటి, డాక్టర్ నటరాజ్ డాక్టర్ వరప్రసాద్ శ్రీ శంకరానందగిరి గిరి స్వామి జూనియర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# నవంబర్ 17న మడకశిర నుంచి తిరుమలకు పాదయాత్ర

– పాదయాత్ర బృందం ఆర్గనైజర్ సతీష్ బాబు



**మడకశిర, అక్టోబర్ 24, మనంన్యూస్:** నవంబర్ 17న మడకశిర నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టనున్నట్లు తిరుమల పాదయాత్ర భక్త బృందం ఆర్గనైజర్ సతీష్ బాబు తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లా డుతూ ప్రతి సంవత్సరం మా దారిగానే ఈ సంవత్సరం కూడా కలియుగ ప్రత్యక్ష దైవం, ఆపద్బాంధవుడు, అనాతరక్షకుడు, కష్టానివారకుడు, పిలిచితే పలికే దైవం అయిన తిరుమల ఏడుకొండలస్వామి దర్శనార్థమై మడకశిర నుండి తిరుమలకు పాదయాత్ర చేయడం జరుగుతుందన్నారు. శ్రీవారి సన్నది నందు సంకల్పించి పట్టణంలోని శ్రీ కోట వెంకటేశ్వర స్వామి సన్నిధానము నుండి 17-11-2024న ఆదివారం ఉదయం 9గంటలకు మడకశిర నుంచి పాదయాత్ర బయలుదేరుటకు నిర్ణయించడం జరిగిందన్నారు.కావున శ్రీవారి భక్తులు,మీ బంధువులను, సన్నిహితులను, స్నేహితులను అధిక సంఖ్యలో పాదయాత్రకు పిలుచుకొని వచ్చి దైవ కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. మరిన్ని వివరాలుకోసం ఈ క్రింది ఫోన్ నంబర్ 9000172038 వారితో సంప్రదించాల్సిందిగా ఆయన తెలిపాడు.

# అనంతలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడండి

విద్యుత్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే దగ్గుపాటి.




**అనంతపురం అక్టోబర్ 24 మనంన్యూస్ ప్రతినిధి :** రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే విద్యుత్ శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా నగరంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు తలెత్తరాదని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర్ ప్రసాద్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో ఆయన నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ తో పాటు పలు సమస్యలపైవిద్యుత్, మున్సిపల్, ఎన్.హెచ్. పి.ఆర్ అధికారులతో చర్చించారు. ముఖ్యంగా ఎక్కడా విద్యుత్ సమస్యలు తలెత్తరాదని, అవసరమైన చోట్ల విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసంవెంటనే స్థల సేకరణ చేసి, ఇతర క్లియరెన్స్ లు, ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నేటి నుంచి పశు గణన కార్యక్రమం ప్రారంభం

**పుట్టపర్తి, అక్టోబర్ 24 మనంన్యూస్ :** పశు గణన కార్యక్రమం జిల్లాలో శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. పశు గణనకు సంబంధించిన గోడపత్రాలు, బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచన పుస్తకాలను జిల్లా కలెక్టర్ గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 21వఅఖిలభారత్ పశుగణన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి శుభ దాస్ తదితరులు పాల్గొన్నారు. భారత దేశమంతా 21వ పశు గణన అక్టోబర్ 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 తేదీ వరకు జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలన్నారు. జిల్లాలో పాడి రైతులు కొన్ని లక్షల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేశామన్నారు. ప్రతి కుటుంబాన్ని సందర్శించి పశు గణన చేపట్టేందుకు అధికారులు సిబ్బంది అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.



పశు గణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపు కుడి ఎగువ మూలలో స్టిక్కర్లు ఉంచుతారని తెలిపారు.ఈపశుగణనద్వారా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలతోపాటు వివిధ రకాల కోళ్ళు పక్షులతో సహా 16 రకాల్ పెంపుడు జంతువులపై జాతుల వారీగా సమాచారాన్ని సేకరిస్తారన్నారు. ఈ గణన ప్రక్రియ పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలాకార్యక్రమాలరూపకల్పనకుఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖఅధికారిపశుసంవర్ధకశాఖఅధికారులు,పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్ర స్థలంలో అక్రమంగా ప్రహరీ నిర్మాణం

– పహరి నిర్మాణంతో పిల్లలకు ఇబ్బందులు

– అభ్యంతరం వ్యక్తం చేసిన టిడిపి నాయకులు మల్లికార్జున, తిప్పయ్య

**బెలుగుప్ప అక్టోబర్ 24 మనంన్యూస్: ?** మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన స్థలాన్ని ఆక్రమించుకొని అక్రమంగా పహరీ గోడ నిర్మిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా కార్యదర్శి మల్లికార్జున జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్యలు అక్కడికి చేరుకుని పహరీ గోడ నిర్మాణాన్ని నిలిపివేయాలంటూ వారు అడ్డుకున్నారు. మండల కేంద్రంలో అంగన్వాడి 2 వ కేంద్రానికి సంబంధించిన స్థలంలో పక్కనే ఉన్న వారు అంగన్వాడీ కేంద్రానికి అడ్డంగా పహరి గోడ నిర్మిస్తున్నారు. విషయం తెలుసుకున్న వారు వెంటనే అక్కడి కి చేరుకొని ఆ స్థల యజమానితో ఇది పద్ధతి కాదని పిల్లలు ఆడుకోవడానికి కూడా స్థలం లేకుండా పహరీ గోడ నిర్మించడం మంచిది కాదన్నారు. ప్రహరీ గోడ పడమర వైపు కాకుండా ఉత్తరం వైపు నిర్మించు కోవాలన్నారు. పిల్లలు కనీసం బయట ఉండడానికి కూడా వీలుకాని విధంగా పహరి




గోడ ఏర్పాటు చేస్తే తాము అధికారులు దృష్టికి తీసుకెళ్తామన్నారు. తాము గ్రామంలో ఎవరికైనా మంచే చేయాలని చూస్తామని , ప్రజలు ఎవరు ఆర్థికంగా నష్టపోకుండా చూడాలన్నదే తమ అభిమతం అన్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించాలని చూస్తే తాము సహించబోమని న్యాయపోరాటానికైన సిద్ధమన్నారు.

# 21వ అఖిలభారత పశువు గణన కార్యక్రమం

**బెలుగుప్ప అక్టోబర్ 24 మనం న్యూస్ :** 25వ తారీకు శుక్రవారం రోజున భారత దేశవ్యాప్తంగా 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమము మొదల వుతుదని పశు వైద్యాధికారిడాక్టర్ రమేష్ తెలిపారు. ఇందులో భాగంగా మన బెలుగుప్ప మం డలంలో కూడా పశుగణన రేపు ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని, కళ్యాణదుర్గం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ శ్రీనివాసగుప్త తెలియజేశారు. 21వ అఖిలభారత పశుగణన అనే కార్యక్రమం మీద అవగాహన కల్పించడానికి సహాయ సంచాలకుల వారు ఈరోజు పశువైద్యశిబ్బందితో కలిపి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సహాయ సంచాలకుల వారు మాట్లాడుతూ అక్టోబర్ 25 నుండి 28 తారీకు వరకు అంటే నాలుగు రోజులు పాటు ఉంటుందన్నారు. సోమవారం రోజు 28న ఈ కార్యక్రమం ముగుస్తుందని వారు తెలియజేశారు. పశుగణన ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందని వారు తెలియజేశారు.



పశుగణన సమయంలో సమాచార సేకరణకు అవసరమైన పోస్టర్లు,మెటీరియల్ సిబ్బందికి అంద జేశారు. మండలంలోనిప్రతిగ్రామంలోప్రతిఇంటికి వెళ్లి ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, ఐదు సంవత్సరాల వరకు ఇదేడేటాఉంటుందని,నిర్లక్ష్యంవహించకుండా శ్రద్ధగా, రైతులతోమమేకమైసమాచారంతీసుకోమన్నారు. సేకరించినసమాచారాన్నిఅంతాప్రతిరోజుఆన్లైన్లోఅప్లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను,అదేవిధంగా స్థానిక నాయకులను ఆహ్వానించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని వారు తెలియజేశారు.

## బఫర్ స్టాక్‌పై లిఖీత పూర్వక ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

తహశీల్దార్ అనంతాచారి



**ఓడి చెరువు, అక్టోబర్ 25,మనంన్యూస్ :** గతంలో పనిచేసిన డీలర్ల వద్ద ఉన్న(బఫర్) నిల్వలపై ప్రస్తుత డీలర్లు లిఖీత పూర్వక ఫిర్యాదు చేస్తే శాఖ పరమైన చర్యలకు సిఫార్సు చేస్తామని తహసిల్దార్ అనంతాచారి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం డీలర్ల సమావేశం జరిగింది. ఈసందర్భంగాతహశీల్దార్అనంతాచారిమాట్లాడుతూ సకాలంలో లబ్ధిదారు లకునిత్యవసరసరుకులుపంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. సకాలంలో అందరికీ నిత్యవసర సరుకులు అందేలా ప్రతి డీలరు షాపులు నడపాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు రెడ్డి,ఆర్ఐ మున్వర్ భాష,డీలర్లుపిట్టారాజారెడ్డి,ఎద్దులసునితమ్మ,సౌదినాగరాజు,బాబు , రామా నాయుడు,జెరిపిటిఅంజినప్ప,జయరామి రెడ్డి,కొండే ఈశ్వరయ్య, మల్లాపల్లి ఓబుళరెడ్డి,భోనాల రామాంజి,కర్ల నాగరాజు, తదితరులు హాజరయ్యారు.

## అనంత డిఈఓగా ప్రసాద్ బాబు...

సత్యసాయి జిల్లా డి.ఈ.ఓగా కిష్టప్ప



**అనంతపురం అక్టోబర్ 24 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎం. ప్రసాద్ బాబు నియమితులయ్యారు. ఇక్కడున్న బి.వర లక్ష్మిని చిత్తూరు డి.ఈ.ఓగా బదిలీ చేశారు.అన్నమయ్య జిల్లా డి.ఎస్.ఈ.ఓ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వ హిస్తున్న ప్రసాద్ బాబును అనంతపురం డి.ఈ.ఓగా నియమిం చారు. అదే విదంగా సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారిగా జి. కిష్టప్ప నియమితుల య్యారు. సత్యసాయి జిల్లా ఇంచార్జి డి.ఈ.ఓగా, ధర్మవరం డిప్యూటీ డి.ఈ.ఓగా విధులు నిర్వహిస్తున్న మీనాక్షి ని వై.ఎస్.ఆర్. కడప జిల్లా ఎఫ్.ఎ.సి. డి.ఈ.ఓగా, ప్రొద్దుటూరు డిప్యూటీ డి.ఈ.ఓగా నియమించారు.అక్కడున్న కిష్టప్పను ధర్మవరం డిప్యూటీ డి.ఈ.ఓ గా, సత్యసాయి జిల్లా ఎఫ్.ఏ. సి. డి.ఈ.ఓగా నియమించారు.రాష్ట్ర వ్యాప్తంగా 21జిల్లాలకు డి.ఈ.ఓ. లను నియమిస్తూ గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో రైతన్నల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఆలూరు సాంబ శివారెడ్డి

**సింగనమల అక్టోబర్ 24 మనంన్యూస్ :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతన్నలు మృతి చెందడం పట్ల అనంతపురం వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.శింగనమల మండలం సోదనపల్లి గ్రామానికి చెందిన అట్టె వెంకటరమణ(50), పేట నాగేశ్వర్ రెడ్డి (53) బైక్ పై వెళ్తున్న సమయంలో పోతురాజు కాల్వ వద్ద ఇసుక టిప్పర్ ఢీ కొనడంతోఅక్కడికక్కడేమృతిచెందిన విషయం తెలిసిందేవిషయం తెలుసుకున్న అనంతపురం వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉన్న మృతి దేహాలను పరిశీలించారు.మృతికి గలకారణాలనికుటుంబసభ్యులనుఅడిగితెలుసుకున్నారు. మృతి పట్ల దిగ్భ్రాం తిని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.



## ఎస్పీ రత్నను కలిసిన ఎస్.ఐ నరసింహులు



**శ్రీ సత్యసాయి జిల్లా అక్టోబర్ 24 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్నను ఎస్.ఐ నరసింహులు గురువారం కలిశారు.కదిరి పోలీస్ సబ్ డివిజన్ లోని తలుపుల ఎస్.ఐగా నియమితులైన ఆయన.. ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు.పుష్పగుచ్ఛం అందించారు. సమర్థవంతంగా పని చేసి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ సూచించారు.

## సీఐ శేఖర్‌ని కలిసిన జేఏసీ నేతలు

**అనంతపురం అక్టోబర్ 24 మనంన్యూస్ :** అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన సీఐ శేఖర్ ను ఏపీ స్టూడెంట్ జేఏసీ నేతలు పూల మొక్క ఇచ్చి మర్యాదపూరంగా కలిశారు. అనంతరం సీఐ శేఖర్ మాట్లాడుతూ.. అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న స్కూల్, కాలేజీలలోర్యాగింగ్,గంజాయి,ఇతరమత్తుపదార్థాలపైఅవగాహన కల్పించా ల నివిద్యార్థినేతలకుసూచించారు.కార్యక్రమంలో స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్య క్షులుఅమర్‌యాదవ్,అభిరామ్,నరేష్,భరత్,గజేంద్ర,దిక్సిత్‌లు పాల్గొన్నారు.




## రంగరాయల చెరువుకి మరమ్మత్తులు చేయండి

**సింగనమల అకోబర్ 24 మనంన్యూస్ :**
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ సింగనమల మం డలం కేంద్రం శ్రీ రంగరాయల చెరువు కట్ట పూర్తి స్థాయిలో కంప చెట్ల ఉన్నా యన్నారుఅధికారులు వెంటనే స్పందించి కంప చెట్లను తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు అలానే చెరువులో ఉన్న తూములకు ఉన్న లీకేజీ లకు మరమ్మత్తులు



చేయాలన్నారు అలాగే గతంలో ఉదృతంగా మరవ పారడంతోమరువ దగ్గర ఉన్న రోడ్డు పూర్తిగా చల్లా చదరమై సింగనమలకు వచ్చు వాహన దారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారువీటి పైన వెంటనే అధికారులు స్పందించి చెరువుకు మరమ్మత్‌పనులు చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబిసిచైర్మన్‌రామ్‌చరణ్‌యాదవ్ సింగనమల తహ సిల్దార్‌కార్యాలయంలోవినతిపత్రం అందజేశారు.

## పోలియో పై అవగాహన ర్యాలీ

**బొమ్మనహాల్ అక్టోబర్ 24 మనంన్యూస్ :** మండల పరిధిలోని ఉద్దేహాల్ ఆరోగ్య ఉపకేంద్రంలో పోలియో దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలియో లేదా పోలియో మైలిటీస్ ఒక అంటు వ్యాధి, వైరల్ వ్యాధి ఇది పక్షవాతం శాశ్వత అంగవైకల్యం మరియు మరణానికి దారితీయవచ్చు. దీనికి సరైన మార్గం అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి (0-5) 5సంవత్సరాల లోపు పిల్లలకు ప్రతి సారి నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని ర్యాలీ ద్వారా ప్రజలకు తెలియజేశారు. వాక్సిన్ కనుగొనుటలో ముఖ్యులు ఏలిజబెత్ కెన్ని, జోనాస్ సాల్క్ ఆల్బర్ట్ బ్రూస్ సబిన్ ప్రపంచ దేశాల్లో పూర్తిగా పోలియో నిర్మూలయించుట జరిగింది మన భారత దేశం పోలియో రహిత దేశంగా జనవరి 13- 2014 న పోలియో రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందిదనివారుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్ ఆశ కార్యకర్తలు ఈరమ్మ లక్ష్మి హరిత లక్ష్మి ప్రజలు పాల్గొన్నారు.



## అమ్మ లేని లోటు ఎవరు తీర్చలేనిది...

- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి అక్టోబర్ 24 మనంన్యూస్ :** అమ్మ లేని లోటు ఎవరు తీర్చలేనిదని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి లో బిజెపి నాయకులు సూర్య నారాయణ (సూరి) మాతృమూర్తి వసుంధర (76)మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న గురువారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు .మృతురాలు వసుంధర భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. తల్లితో సమానురాలైన వసుందరమ్మ లేని లోటు ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. అక్కడే ఉన్న కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఓదార్చారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామాంజనేయులు, సుధాకర్ , ఉమాపతి , బిజెపి లాయర్ హరి కృష్ణ, జ్యోతి ప్రసాద్, రామాంజినేయులు ,నారాయణ, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో చెరువులకు జలకళ...మరువ పారుతున్న ఎనుమలపల్లి చెరువు

- గంగపూజ చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి అక్టోబర్ 24 మనంన్యూస్ :**
ఇటీవల భారీ వర్షాలకు పుట్టపర్తి నియోజక వర్గంలో మీ కొన్ని ప్రాంతాల్లో చెరువులకు భారీ నీరు చేరి కళకళలా డుతు న్నాయి.గురువారం పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో ఉన్న ఎనుములపల్లి చెరువు మరవ పారుతుండడంతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అక్కడ గంగపూజ చేశారు ఈ మధ్య కురిసిన వర్షాలకు పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లోని చెరువులకు భారీగా వర్షపు నీరు చేరి నీటితో చెరువులన్నీ కలకలాడు తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. భారీ వర్షాలు పిల్లలకు కురవడంతో సాగునీరు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదని మాజీ మంత్రి పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన నాలుగు మాసాల్లో గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజల సంక్షేమం కొనసాగుతోందని తెలిపారు. ప్రస్తుతం వరుణదేవుడు కరుణించడంతో రైతాం గంలో ఉత్సాహం నెలకొందని అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి తో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి జనసేన తదితర నాయకులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలతో చేతికొచ్చిన పంటను రైతులు కోల్పోయారు

### రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి



**ధర్మవరం అక్టోబర్ 24 మనం న్యూస్ :** ధర్మవరం నియోజక వర్గంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చేతికి వచ్చిన పంటను కోల్పోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. గురువారం పరిటాల శ్రీరామ్ పుట్టపర్తిలోని కలెక్టరేట్ కు వెళ్లి రైతుల గోడును కలెక్టర్ టీఎస్. చేతన్ కు విన్నవించారు. ఈ నెల 21, 22 తేదిలలో కురిసిన భారీ వర్షాల కారణంగా రైతులు పొలాల్లో వేసిన వరి, వేరుసెనగ, ద్రాక్ష, ఇతర పంటలు పూర్తి స్థాయిలో దెబ్బతిన్నాయన్నారు. లక్షలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగు చేస్తున్న పంటలు కోల్పోవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారన్నారుఅసలే ఖరీఫ్‌లో పంటలను కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న సమయంలో.. బోర్లు,బావులు కింద సాగు చేసుకుంటున్న పంటలు కూడా దెబ్బతిన్నా యన్నారు. రైతులు కోలుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. బయటికి కనిపించే దానికంటే క్షేత్రస్థాయిలో నష్టం ఎక్కువగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారి చేసి, పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వం తరపున రైతులకు నష్టపరిహారం, పంటల బీమా అందజేయాలని ఆయన కోరారు. **తుంపర్తి భూ బాధిత రైతులకు పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి..** ధర్మవరం రూరల్ మండల పరిధిలో గృహనిర్మాణాల కోసం సేకరించిన వ్యవసాయ పొలాలకు పరిహారం అందక గత ఆరేళ్లుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్ టీఎస్. చేతన్ దృష్టికి పరిటాల శ్రీరామ్ తీసుకెళ్లారు. తుంపర్తిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన 90 మంది నిరుపేద కుటుంబాల నుంచి 2017 నవంబర్ 12న గృహ నిర్మాణాల కోసం 210 ఎకరాల భూమిని పోతుల నాగేపల్లి రెవెన్యూ పరిధిలో సేకరించారన్నారు. ఒక ఎకరా పొలం 2 కోట్లు విలువ ఉన్న భూములకు, ఒక ఎకరాకు 5 లక్షల పరిహారం చెల్లిస్తామని చెప్పగా కొంతమంది రైతులు మాత్రం పరిహారం తీసుకోగా, మెజారిటీ శాతం రైతులు తీసుకోలేదన్నారు. అడ్డుకున్న రైతులపై పోలీస్ కేసులు బనాయించిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అన్యాయంపై సంబంధిత రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా రైతులకు న్యాయం చేయాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినవిషయాన్నిశ్రీరామ్‌కలెక్టర్‌కు వివరించారు. అప్పటినుంచి గత ప్రభుత్వం హయాంలో కూడా రైతులు స్థానిక తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్, సెక్రటేరియట్ చుట్టూ తిరిగినా వారికి న్యాయం జరగలేదన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగానిసత్యప్రసాద్‌దృష్టికిఈసమస్య తీసుకెళ్లగా... ఆయన వెంటనే స్పందించి మీకు లేఖ పంపారన్నారు. ఈ అంశంపై పూర్తి వివరాలు పరిశీలి ంచి రైతులకు న్యాయం చేయాలని పరిటాల శ్రీరామ్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# కుల మతాలకతీతంగా బీజేపీ సభ్యత్వ నమోదు

### – వెన్నపూస గంగా రాజేష్ రెడ్డి



**అనంతపురం,అక్టోబర్ 24 మనంన్యూస్ :** కుల మతాలకతీతంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు జరుగుతోందని శింగనమల నియోజకవర్గ బీజేపీ సభ్యత్వ నమోదు ఇన్‌ఛార్జ్ వెన్నపూస గంగా రాజేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులవుతున్నారన్నారు. ముస్లిం మైనార్టీలు సైతం బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను స్వాగతిస్తున్నారన్నారు. అందులో భాగంగానే బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ముస్లిం మైనార్టీలు విరివిగా పాల్గొంటూ.. సభ్యత్వం తీసుకుం టున్నట్లుగంగా రాజేష్‌చెప్పారు. శింగనమల నియోజకవర్గంలో ఆరు మండలా లకు గాను ఇప్పటికే మూడు మండలాలు బుక్కరాయసముద్రం, గార్లదిన్నె,శింగనమలలోసభ్యత్వనమోదు పూర్తి చేశామన్నారు. వారం రోజుల్లో మరోమూడుమండలాలుపూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు 6500పైగా సభ్యత్వ నమోదు చేయించినట్లు వెన్నపూస గంగా రాజేష్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆదర్శ వివాహానికి హాజరై ఆశీర్వదించిన ఎంపీ అంబికా



**అనంతపురం అక్టోబర్ 24 మనంన్యూస్ :** అందుల ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం అందుల ఆదర్శ వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతపురం తపోవనంలోని శివాలయంలో జరిగిన ఈ వివాహ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబికా లక్ష్మీనారాయణ హాజరై వధూవరులను ఆశీర్వదించాడు. ఈసందర్భంగా అంబికా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ తెలంగాణ అబ్బాయి, ఆంధ్ర అమ్మాయిని కలిపి ఆదర్శ వివాహం చేసినందుకు సాయి సేవ ట్రస్ట్ వారిని మరియు ఉద్యోగ సంఘం నాయకులను అభినందించాడు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, ఉద్యోగ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా పోలీసు అమరవీరుల స్మారక వారోత్సవాలు

### – అర్బన్ సిఐ రామారావు



**మడకశిర, అక్టోబర్ 24,మనంన్యూస్:** పోలీసుల అమరవీరుల స్మారక వారో త్సవాల్లో భాగంగా గురువారం విద్యార్థులకు పోలీసుల విధి, విధానాలు గురించి అవగాహన కల్పించినట్లు అర్బన్ సీఐ డి. రామారావు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీసు శాఖ వారిసేవలు పట్ల విద్యార్థులు అవగాహనపెంచుకోవాల్సినఅవసరంఎంతైనాఉందన్నారు. పోలీసు ఆయుధాలు వినియోగం పట్ల విద్యార్థులను చైతన్య పర్చారు. సమాజంలో పోలీసు సేవలుఎంతఅవసరం అన్నదానిపై, అదేవిదంగా చట్టాలు వివిధ ఐపిసి సెక్షన్లు పట్ల స్పష్టంగా వివరిం చారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం చేస్తూఉన్నతస్థాయికిచేరుకోవాల్సిందిగాసీఐవిద్యార్థులను దీవించారు. కార్యక్రమంలోఏఎస్ఐముత్యాలు,పోలీసుకానిస్టేబుళ్ళు,హెూం గార్డులు ,ఉపా ధ్యాయులు, స్థానికప్రభుత్వజిల్లాపరిషతఉన్నతపాఠశాల విద్యార్థులు,పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

### పలు అంశాలపై అవగాహన కల్పించిన ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



**డి హిరేహాల్ అక్టోబర్ 24 మనంన్యూస్ :** సైబర్ క్రైమ్ పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు ఎస్సై పలు అంశాలను సూచిం చారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపధ్యాయురాలు రామాంజినమ్మ, స్థానిక ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ సందర్భంగా విద్యార్థులకు సైబర్‌క్రైమ్‌పైఅవగాహనసదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ అరికట్టడంలో యువత మరియు విద్యార్థులు ఎలా అప్రమత్తంగా ఉండాలనే, వారి భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లపై పలు అంశాలను విద్యార్థుల కు వెల్లడించారు. ఫోన్ కు అపరిచిత వ్యక్తుల ద్వారా ఫోన్ కాల్ వాట్సాప్ ద్వారా ఎటువంటి కాల్స్ వచ్చిన అలాంటి సమయం లో జాగ్రత్త పాటించాలన్నారు. మనతో పాటు మన కుటుంబ సభ్యులుగాని, ఇంటి పక్కన వారుగాని అప్రమత్తల నుండి సురక్షంగా ఉండే విధంగా కృషి చేసేందుకు యువత, విద్యార్థులు పాత్ర చాలా అవసరమని ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాలఉపాధ్యాయులునాగరాజుసుబ్బారావు రమేష్ హనుమంతప్ప ప్రసన్నలక్ష్మి రామలక్ష్మి భార్గవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంటుకు విద్యార్థి ఎంపిక



**కళ్యాణ్‌దుర్గం ప్రతినిధి సెప్టెంబర్ 24 మనంన్యూస్** : కళ్యాణదుర్గం పట్టణములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్త్ స్కూల్ యందు ఎనిమిదవ తరగతి చదువుతున్న ఉదయ్ కుమార్ రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంటులో పాల్గొనటకు అర్హత సాధించాడు 22వ తారీఖున అనంతపురం పట్టణంలోని ఆర్డిటి హాకీ స్టేడియంలో నిర్వహించిన సెలక్షన్లలో విద్యార్థి ప్రతిభను గుర్తించి జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగిందని ఇవి విద్యార్థి నవంబర్ రెండవ తారీకు నుండి నెల్లూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ చల్లా కిరణ్ చౌదరి తెలియజేశారు ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రిబాయిఅన్నపూర్ణమ్మ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు హర్షం వెలబుచ్చారు రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో మంచి విద్యార్థులను కనబరిచి జాతీయస్థాయి టోర్నమెంట్కు ఎంపిక కావాలని ఆశాభవాన్ని వ్యక్తపరిచారు.

# నేటి నుంచి పశు గణన కార్యక్రమం ప్రారంభం



**పుట్టపర్తి, అక్టోబర్ 24 మనంన్యూస్** : పశు గణన కార్యక్రమం జిల్లాలో శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. పశు గణనకు సంబంధించిన గోడపత్రాలు, బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచన పుస్తకాలను జిల్లా కలెక్టర్ గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 21వఅఖిలభారత్ పశుగణన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి శుభ దాస్ తదితరులు పాల్గొన్నారు. భారత దేశమంతా 21వ పశు గణన అక్టోబర్ 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 తేదీ వరకు జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలన్నారు. జిల్లాలో పాడి రైతులు కొన్ని లక్షల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేశామన్నారు. ప్రతి కుటుంబాన్ని సందర్శించి పశు గణన చేపట్టేందుకు అధికారులు సిబ్బంది అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పశు గణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపు కుడి ఎగువ మూలలో స్టిక్కర్లు ఉంచుతారని తెలిపారు. ఈపశుగణనద్వారా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలతోపాటు వివిధ రకాల కోళ్ళు పక్షులతో సహా 16 రకాల్ పెంపుడు జంతువులపై జాతుల వారీగా సమాచారాన్ని సేకరిస్తారన్నారు. ఈ గణన ప్రక్రియ పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలాకార్యక్రమాలరూపకల్పనకుఉపకరిసస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖఅధికారిపశుసంవర్ధకశాఖఅధికారులు,పాల్గొన్నారు.